ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 21.07.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం బలహీన పడింది. కాగా, తెలంగాణలో మరో 3 రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది.
2. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 43 అడుగుల మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉందని అధికారులు తెలిపారు.
3. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉగ్రవాదం, కుటుంబ పాలన, అవినీతి పెరుగుతాయని గమనించిన ప్రజలు బీజేపీకి మూడోసారి పట్టం కట్టారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
4. లష్కర్ బోనాలుగా ప్రసిద్ధి చెందిన సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఈరోజు ఘనంగా జరుగుతున్నాయి.

**WEATHER :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం అల్పపీడన ద్రోణి ప్రభావంతో బలహీన పడింది. ఇది వాయువ్య దిశగా ఛత్తీస్ గఢ్ వైపు ప్రయాణిస్తూ వచ్చే 12 గంటల్లో మరింత బలహీనపడే అవకాశలున్నాయని భావిస్తున్నారు. తెలంగాణలో మరో 3 రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈ రోజు భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశలున్నాయని అంచనా వేసింది. **(DESK)**

**BHADRACHALAM :** భద్రాచలం వద్ద నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది. ఎగువ నుంచి వరద నీరు వచ్చి చేరుతుండటంతో నీటిమట్టం పెరుగుతుందని కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ అధికారులు చెప్పారు. ప్రస్తుతమున్న 42.2 అడుగుల స్థాయి నుంచి 43 అడుగుల స్థాయికి చేరుకోగానే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేస్తామని అధికారులు వెల్లడించారు. భద్రాచలంలో స్నానఘట్టాల్లో అధికశాతం మెట్లు వరద నీటితో

నిండిపోయాయి. వరద నీటి కారణంగా చర్ల మండలంలోని 4 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పర్ణశాల ప్రాంతం వరద నీటితో నిండిపోయింది. చట్టి ప్రాంతంలో వరద నీరు రోడ్డుపైకి చేరడంతో భద్రాచలం నుంచి ఒడిశా, ఛత్తీస్ గఢ్ ప్రాంతాలకు వెళ్లే వాహనాలు నిలిచిపోయాయి. గోదావరి దిగువనున్న శబరి నదిలో వరద నీరు నిండిపోయింది. **(PTC)**

**JURALA :** జోగులాంబ గద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్ట్ నీటిమట్టం గరిష్టస్థాయికి చేరడంతో అధికారులు 17 గేట్లను ఎత్తి.. 96 వేల 141 క్యూసెక్కుల నీటిని శ్రీశైలం ప్రాజెక్ట్ కు విడుదల చేశారు. దీంతో గడిచిన 3 రోజులుగా శ్రీశైలం ప్రాజెక్ట్ నీటిమట్టం క్రమేపి పెరుగుతోంది. శ్రీశైలంలో నీటిమట్టం పూర్తిస్థాయి 885 అడుగులు కాగా ఇప్పటికే నీరు 821.2 అడుగులకు చేరుకుంది. ఇదిలా ఉండగా ప్రాజెక్ట్ లోని కుడి, ఎడమ హైడ్రోపవర్ స్టేషన్ లలో విద్యుత్ ఉత్పత్తి జరగడం లేదు. **(PTC)**

**PEDDAVAGU :** భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలంలో గండిపడ్డ పెద్దవాగు ప్రాజెక్టును మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఈరోజు పరిశీలించారు. వరద ప్రభావిత ప్రాంతాలను ఆయన పరిశీలించారు. భద్రతా చర్యలు, ప్రాజెక్టు పునర్నిర్మాణ పనులపై కలెక్టర్, ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి చర్చించారు. ఇళ్లు కోల్పోయిన వారికి తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. వరదల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు కలెక్టర్ నివేదిక రాగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి న్యాయం చేస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మాట్లాడి వరదలను తట్టుకునేలా పెద్దవాగు ప్రాజెక్టును మరింత పటిష్టంగా రూపొందించే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. **(PTC)**
**(TUMMALA BYTE)**

**KISHANREDDY :** బీజేపీ మరోసారి గెలిస్తే రిజర్వేషన్లు తొలగిస్తారని, రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేసిందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉగ్రవాదం, కుటుంబ పాలన, అవినీతి పెరుగుతాయని ప్రజలు గ్రహించారు కాబట్టే మూడోసారి బీజేపీకి పట్టం కట్టారని కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ లో జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో కేంద్రమంత్రి ప్రసంగించారు. అధికారం, ఎన్నికలతో సంబంధం లేకుండా సంస్థాపరంగా ముందుకు వెళ్లే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన అన్నారు. **(DD)**

**LASKHAR BONALU :** లష్కర్ బోనాలుగా ప్రసిద్ధి చెందిన సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాలు ఈరోజు ఘనంగా జరుగుతున్నాయి. తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అంతకుముందు హైదరాబాద్ ఇన్ చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కుటుంబ సమేతంగా అమ్మవారికి తొలి బోనం సమర్పించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా మహంకాళి ఆలయాన్ని సందర్శించి అమ్మవారికి పూజలు చేశారు. బీజేపీ ఎంపీలు లక్ష్మణ్, ఈటల రాజేందర్, మంత్రి సీతక్క, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కూడా ఆలయాన్ని సందర్శించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అమ్మవారికి బోనం సమర్పించారు. **(PTC)**

**ALL PARTY MEET :** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈరోజు ఢిల్లీలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారం కోరింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభమవుతాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రేపు పార్లమెంట్‌లో ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు.ఆర్థిక సర్వే ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలపై గణాంక సమాచారాన్ని, విశ్లేషణను అందిస్తుంది. నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినతరువాత ప్రవేశపెట్టే తొలి బడ్జెట్ ఇది. ఈ సెషన్‌లో ప్రభుత్వం ఆరు కొత్త బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. వీటిలో విపత్తుల నిర్వహణ సవరణ బిల్లు, బాయిలర్స్ బిల్లు, భారతీయ వాయుయాన్ విధేయక్ బిల్లు, కాఫీ బిల్లు, రబ్బరు బిల్లు ఉన్నాయి. **(NSD)**

**CM DELHI :** రైతు రుణమాఫీ పథకాన్ని ప్రవేశపెట్టడం పట్ల ధన్యవాదాలు తెలిపేందుకు నిర్వహించే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులను ఆహ్వానించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. దేశ రాజధానిలో ఆయన రెండు రోజుల పాటు ఉంటారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. రుణమాఫీ పథకాన్ని ఈ నెల 18వ తేదీన ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి పథకం పట్ల ధన్యవాదాలు తెలిపేందుకు ఢిల్లీకి వెళ్తామని ప్రకటించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలను కలిసి ధన్యవాదాలు తెలపడంతో పాటు వరంగల్ లో జరిగే బహిరంగ సభలో పాల్గొనవల్సిందిగా ఆహ్వానిస్తామని ఆయన చెప్పారు. **(DESK)**

**KTR :** మూసీ నది సుందరీకరణ ప్రాజెక్టు వ్యయాన్ని పెంచడాన్ని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు ప్రశ్నించారు. తొలుత 50 వేల కోట్ల రూపాయలుగా అంచనా వేయగా, ఆ తర్వాత ప్రాజెక్టు వ్యయాన్ని 70 వేల కోట్ల రూపాయలకు సవరించారని ఆయన అన్నారు. ఇప్పుడు ఆ అంచనా వ్యయం ఏకంగా 1.5 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుందని చెప్పారు. **(DESK)**

**FOOD :** తెలంగాణ ఆహార భద్రతా విభాగానికి చెందిన టాస్క్‌ఫోర్స్ బృందం హైదరాబాద్‌లోని వివిధ రెస్టారెంట్లపై దాడులు కొనసాగిస్తోంది. వంటగదిలో అనుసరించాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. **(PN)**

**WEATHER**: The Meteorological Centre said that the cyclonic storm formed in the Bay of Bengal has weakened into a low-pressure area. It is very likely to move northwestwards and weaken into a low-pressure area over Chhattisgarh during the next 12 hours. The meteorological centre said that the monsoon is active in Telangana and heavy to very heavy rainfall accompanied by thunderstorms is likely to occur in Adilabad, Kumuram Bheem Asifabad, Mancherial, Jayashankar Bhupalpally, Mulugu, Bhadradri Kothagudem, Khammam, Nalgonda and Suryapet districts today. The Meteorological Department (IMD) has said that light to moderate rain with gusty winds with a speed of 30-40 kmph is likely to occur at many places in the state during the next three days.

**BHADRACHALAM**: The water level of Godavari at Bhadrachalam is gradually increasing. Officials of the Union Water Resources Ministry said that the water level of Godavari at Bhadrachalam is raising due to flood water coming from the upper reaches. Officials said the first warning will be issued if the water level in the Godavari rises to 43 feet from the present 42.2 feet. Many of the stairs in the Bhadrachalam bathing ghats area were submerged in flood water. In Cherla mandal, the traffic to four villages was stopped due to flood water flowing from the top of the stream. Parnasala area was submerged in flood water as sita vagu at Dummugudem mandal and Gubbala mangi stream were in spate. The traffic on main road from Bhadrachalam to Chhattisgarh and Odisha has come to a standstill due to flood water logging at Chatti. The Sabari River at the bottom of the Godavari has also been flooded. Meanwhile, medigadda barrage in Kaleshwaram project is gradually getting flooded. 4.06 lakh cusecs of flood water has reached medigadda barrage. 85 gates of the barrage are being lifted and water is being released.

**JURALA**: As the water level of jurala project in Gadwal reached its maximum level, 17 gates of jurala project were lifted and 96,141 cusecs of water was released to srisailam project. With this, the water capacity of srisailam project has been increasing for the last three days. The water level in Srisailam has reached 821.20 feet against the full level of 885 feet. However, power generation is not taking place at the right and left hydro power stations of the project.

**PEDDAVAGU**: Minister Tummala Nageswara Rao inspected the peddavagu project which was breached in Aswaraopet mandal of Bhadradri district. The minister inspected the affected areas and discussed with the collector, SP and other senior officials about the safety measures and the reconstruction work of the project. He directed to provide immediate assistance to those who have